సామాన్య భక్తుల కోసం పిఏసి-1 వద్ద ఫుడ్ కౌంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆదేశాల మేరకు తిరుమలలో సామాన్య భక్తుల సౌకర్యార్థం పిఏసి-1 వద్ద ఆదివారం ఫుడ్ కౌంటర్ ను ప్రారంభించారు. టిటిడి అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ కౌంటరులో ముందుగా శ్రీవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాల పంపిణీని ప్రారంభించారు. ఇక్కడ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. పిఏసి-1లో బస చేసే సామాన్య భక్తులకు ఈ ఫుడ్ కౌంటర్ సౌకర్యవంతంగా ఉంటుంది. తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంతో పాటు పాత అన్నదానం కాంప్లెక్స్, పిఏసి-2లో అన్నప్రసాద వితరణ జరుగుతోంది. వీటితోపాటు రాంభగీచా బస్టాండ్, కేంద్రీయ విచారణ కార్యాలయం వద్ద ఫుడ్ కౌంటర్లు ఉన్నాయి. దీంతో కలిపి మొత్తం ఫుడ్ కౌంటర్లు మూడుకు చేరాయి. ఈ కార్యక్రమంలో రిసెప్షన్ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ఈఈ సురేంద్రనాథ్ రెడ్డి, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఏఈఓ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి పేరుతో నడుస్తున్న నకిలీ వెబ్‌సైట్‌లపై కేసు నమోదు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానముల పేరుతో గల మరో నకిలీ వెబ్సైట్ ను టీటీడీ ఐటీ విభాగం గుర్తించి తిరుమల వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎఫ్ఐఆర్ 19/2023 యు/ఎస్ 420, 468, 471 ఐపిసి ప్రకారం పోలీసులు నమోదు చేసి ఏపి ఫోరెన్సిక్ సైబర్ సెల్ కు అప్పగించారు. ఈ మేరకు సైబర్ సెల్ అధికారులు నకిలీ వెబ్సైట్ పై విచారణ ప్రారంభించారు.ఇదివరకే 40 నకిలీ వెబ్సైట్లపై కేసులు నమోదు కాగా, దీంతో కలిపి కేసుల సంఖ్య 41కి చేరింది.అధికారిక వెబ్సైట్ https://tirupatibalaji.ap.gov.in ఇలా ఉండగా, చిన్న మార్పులతో కొందరు వ్యక్తులు రూపొందించిన https://tirupatibalaji-ap-gov.org వెబ్సైట్ ను టిటిడి గుర్తించింది. టీటీడీ అధికారిక వెబ్సైట్లోనే శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, గదులు బుక్ చేసుకోవాలని కోరడమైనది. దీంతో పాటు టీటీడీ అధికారిక మొబైల్ యాప్ ను TTDevasthanams కూడా వినియోగించవచ్చు.

పుష్పగిరి మఠంలో ఘనంగా గురుసంక్రమణ హోమం

హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ జయనిధి సేవా సంఘం ఆధ్వర్యంలో దక్షిణ కాశిగ పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణం తేరువీధిలోని పుష్పగిరి మఠంలో ఆదివారం గురు సంక్రమణ హోమం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాళహస్తి శాసనసభ్యు లు బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరై హోమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అనంతరం తీర్థప్రసా దాలను స్వీకరించారు. నవగ్రహాలలో పంచమ గ్రహమైన గురుగ్రహం శనివారం రాత్రి 11.30 గంటలకు మీనరాశి నుంచి మేష రాశికి ప్రవేశించింది. ఇందులో భాగంగా పుష్పగిరి మఠంలో గురుగ్రహ సంక్రమణ పూజ, హోమం నిర్వహించారు. ఆ తరువాత శత్రు బాధా నివారణకు, రుణ విమోచనకు హోమం చేసారు. గురు దక్షిణామూర్తికి పాలు, పెరుగు, గంధం, కుంకుమ, సికాయ, పంచామృతంతో వివిధ రకాల అభిషేకాలు చేసారు. అనంతరం స్వామి వారికీ వివిధ రకాల పుష్పాలలతో అలంకరించారు. అనంతరం పంచ హారతులు ఇచ్చారు. అశేష భక్తజనం పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. గురుసంక్రమణ హోమంకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి, స్వామి వారి దర్శనం కల్పించి, అనంతరం తీర్థప్రసాదాలు పంపిణి చేశారు. అదేవిధంగా వెండితో కూడిన గురుదక్షిణామూర్తి డాలర్ భక్తు లకు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ జయనిధి సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వరధన్ స్వామి, నీలకంఠం స్వామి పాల్గొన్నారు.

శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిరంలో శ్రీ రామానుజాచార్యులవారి అవతార మహోత్సవాలు ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి మంగళాశాసనాలు అందించారు. ఆదిశేషుని అవతారమైన భగవద్ రామానుజులు శరణాగత భక్తిని విశేషంగా ప్రచారం చేశారని అయన తెలిపారు. శ్రీమహావిష్ణువుకు ఆదిశేషుడు పాన్పుగా, ఆసనంగా ఉంటూ ప్రథమ సేవకుడిగా నిలిచాడని, భగవద్ రామానుజులు ఈ మార్గాన్నే అనుసరించారని వివరించారు. రామానుజార్యుల అవతార మహోత్సవాలను టీటీడీ ఘనంగా నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య రాజగోపాలన్ "శ్రీ రామానుజ వైభవం" పై ఉపన్యసించారు. ఆ తరువాత అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీమతి రేవతి బృందం ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఏఈఓశ్రీ రాములు, కో-ఆర్డినేటర్ పురుషోత్తం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

వాగులో పడి ఇద్దరు గల్లంతు-ఒక మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం విందూరు సమీపంలో పంబలేరు వాగులో పడి ఇద్దరు గల్లంతైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గూడూరు రూరల్ ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపిన వివరాల మేరకు విందూరు గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు ఆదివారం మధ్యాహ్నం పంబలేరు వద్ద మద్యం సేవించి, వాగు దాటే క్రమంలో ఇద్దరు గల్లంతయ్యారు.

గల్లంతైన వారిలో శ్రీనివాసులు (45), వెంకటేశ్వర్లు(36) అనే ఇద్దరు ఉన్నారు. వారిలో శ్రీనివాసులు మృత దేహం లభ్యం కాగా వెంకటేశ్వర్లు కోసం గాలిస్తున్నట్లు గూడూరు రూరల్ ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపారు.

మతోన్మాద బీజేపీని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం:సిపిఐ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఆదివారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభలో తిరుపతి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని. ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం మీదని లేదంటే మనందరి భవిష్యత్తు చీకటమైంఅయిపోతుందని అన్నారు. తడ నుంచి ఢిల్లీ వరకు ఓడ రేవులు, బిఎస్ఎన్ఎల్ ఆఫీసు లు అన్ని ప్రైవేటు మయం చేయడం , విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ 700 మంది ఎన్నో రోజులు పోరాటాలు చేసి విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయకూడదని ప్రేనత్యాగాలు చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు మరి అధికారం వచ్చి 9 సంవత్సరాలు అయినా ఒక్కరికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. రైతులు ఒకటిన్నర సంవత్సరం సమస్యపై పోరాడి 600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రైతు సమస్యలు తీర్చని నాయకుడు మన మోడీ అన్నారు. శ్రీకాకుళం నుండి ఢిల్లీ వరకు రైతుల మీటర్లు బిగించుచున్నారన్నారు. 450 రూపాయలు ఉన్న గ్యాస్ ధర మోడీ ప్రభుత్వంలో 1250 రూపాయలు అయింది అన్నారు. 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు ఇప్పుడు 112 రూపాయలు అయింది అన్నారు. నిత్యవసర వస్తువులకు వస్తే విరుద్ధమైన ధరలు పెంచి ప్రతి పేదవాడి మీద భారం మోపుతున్నారు అన్నారు. ప్రభుత్వంపై ఎవరన్నా ప్రశ్నిస్తే వారిపై వెంటనే సిబిఐ దాడులు చేస్తున్నారన్నారు. ఈ దేశంలో బిజెపి వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని కానీ తెలుగుదేశం ప్రభుత్వాన్ని కానీ మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించే దమ్ము లేదన్నారు. ప్రత్యేక హోదా కల్పిస్తామని అప్పటి వెంకయ్య నాయుడు పది సంవత్సరాలు హోదా కల్పిస్తామని ఈరోజు అసలు హోదాని ఇవ్వలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం మూడు రాజ్యాలతో కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రత్యేక హోదాపై వైసీపీ ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం ప్రశ్నించి అడిగే పరిస్థితిలో లేదన్నారు. ఎర్రజెండా ఒక్కటే ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఒకవైపు జగన్ ప్రభుత్వం నువ్వే మా నమ్మకం జగనన్న అంటూ పోస్టర్లను యసుకుంటున్నారని. ఇక్కడ పరిపాలన చేస్తుంది జగన్ ప్రభుత్వం కాదని మోడీ ప్రభుత్వం ఆవేదన వ్యక్తం చేశారు. కులమతాలు రెచ్చగొట్టి చిచ్చుపెట్టి పాలిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అన్నారు. ప్రజలందరికీ దుర్మార్గంగా మారిన కేంద్ర మతోన్మాద మోడీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సిపిఐ కార్యదర్శి మురళి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మోదుగుల పార్థసారథి, సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి సిహెచ్ సుధాకర్ రెడ్డి, సిపిఎం నాయకులు పుల్లయ్య పెంచలయ్య అల్లయ్య ఇలప నాగేంద్ర, సిపిఐ సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి నగర పోలీసుల పనితీరు దేశానికే ఆదర్శం కావాలి

నేరం జరిగిన తరువాత స్పందించడం కన్నా, నేరం జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి
అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం, ప్రత్యేక నిఘా ఏర్పాటు: అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మి రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: ఆదివారం అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్.ఎస్. అమ్మి రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డిలతో కలిసి జిల్లా పోలీస్ అధికారులతో ప్రస్తుతం జిల్లాల్లో ఉన్న శాంతి భద్రతల నిర్వహణపై మహిళా యూనివర్సిటీ సమావేశ మందిరం నందు జరిగిన సమావేశంలో సమీక్షించారు. జిల్లాల పునర్విభజన తరువాత తిరుపతి జిల్లా రాష్ట్రంలోనే ఒక పెద్ద జిల్లాగా అవతరించిందని జిల్లాలో పుణ్యక్షేత్రాలతో పాటు, వాణిజ్య హబ్, షార్ మొదలగు అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఎన్నో విభాగాలు ఉన్నాయని, ఇక్కడ పోలీస్ విధులు కూడా కఠిన తరంగా ఒక ఛాలెంజింగ్‌గా ఉంటుందని అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మి రెడ్డి అన్నారు. విలేజ్/వార్డ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేసి వారి పరిధిలో గల సిబ్బందితో ప్రతి శనివారం ఉమ్మడి సమావేశం కార్యక్రమాన్ని ఒక గంట పాటు నిర్వహించి ముందస్తు సమాచారం సేకరణ చేసి, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, నేర నివారణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఒక్కొక్క సబ్ డివిజన్ ఒక్కొక్క ప్రత్యేకత కలిగి ఉందని తిరుపతి నగరం మహా పుణ్య క్షేత్రమైనందున ఇక్కడికి భక్తుల తాకిడి కూడా అదే రీతిలో ఉంటుందని, ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారులలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి అక్కడ సోలార్ సిగ్నల్ వ్యవస్థను, క్యాటీజెస్, బ్లింకింగ్ స్టడ్‌లను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చొరవ చూపాలన్నారు. ఒక నిండు ప్రాణాన్ని కాపాడగలిగితే వారికి పునర్జన్మ ఇచ్చిన వారవుతామని, మానవ తప్పిదాల వలన ఎట్టి పరిస్థితులలో కూడా రోడ్డు ప్రమాదంలో జరగకూడదని అధికారులకు సూచించారు. మారుతున్న నేరాలకు అనుగుణంగా విజిబుల్ పోలింగ్, బీట్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరిస్తూ, నవీనీకరించి నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై దృష్టి సారించి నివారణ చేయాలి. సేవల వినియోగం పై ప్రజలకు మీడియా ద్వారా అవగాహన కల్పించాలన్నారు. పింక్ స్పాట్స్ అయిన పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల వద్ద ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ నియంత్రణ, నివారణకు దిశా పోలీసులను ఉపయోగించాలని, తద్వారా దొంగతనాలను నివారించవచ్చని అధికారులను ఆదేశించారు. శేషాచల కొండలు తిరుపతి జిల్లాలోనే ఉన్నందున ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి పెద్ద పీట వేయాలన్నారు. అలాగే గాంజాయి నాటు సారాను ప్రత్యేక కేసులుగా పరిగణించి వాటి నిర్మూలనపై దృష్టి సారించి అడ్డుకట్ట వేయాలన్నారు. అవసరమైతే పిడి ఆక్ట్ కేసులను కూడా నమోదు చేసి నివారించాలన్నారు. ఎన్‌డిపిఎస్ కేసులపై సరైన ప్రణాళికను రచించి మూలాలతో సహా దర్యాప్తు చేసి, వినియోగదారులు, అమ్మకం దారులు, సరఫరాదారులకు కఠిన శిక్ష పడేలాగా తగిన సాక్షాదారాలతో కేసులు నమోదు చేయాలన్నారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ యజమానులతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసి, వారి హాస్టల్స్ ఎంట్రన్స్, ఎగ్జిట్, రిసెప్షన్, డైనింగ్ హాల్‌ల వద్ద ఖచ్చితంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ అమలులో భాగంగా పట్టణాలలోని అత్యధిక రద్దీ ప్రదేశాలలో ప్రతిరోజు కనీసం ఒక గంటపాటు పోలీస్ అధికారులు సిబ్బందితో పాటు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం వలన ప్రజలలో నమ్మకం పెంపొంది, నేరస్తుల కదలికలకు తీవ్ర అంతరాయం ఏర్పడి నేరన నివారణ జరిగే అవకాశం ఉందన్నారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్, పాత నేరస్తులకు తరచుగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి, వారి కదలికలపై నిఘా ఉంచి, నేర నివారణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కులశేఖర్ లా అండ్ ఆర్డర్, విమల కుమారి క్రైమ్, ముని రామయ్య తిరుమల, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర, ఎస్బి డిఎస్పి సురేందర్ రెడ్డి, జిల్లా లోని డీఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాన్ని వ్యతిరేకించండి : కే రాధాకృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి: కేంద్ర ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు కార్మిక వర్గాన్ని బానిసలు చేసే కేంద్ర ప్రభుత్వ విధానానికి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తలలు ఊపడం చాలా బాధాకరమని ఆయన విమర్శించారు. తమిళనాడు రాష్ట్రంలో ఈనెల 20వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం కూడా 12 గంటల పని విధానాన్ని అంగీకరిస్తూ శాసనసభలో తీర్మానం చేయడం చాలా బాధాకరమైన ఆయన అన్నారు .అలాగే కేరళ తెలంగాణ రాష్ట్రాలు ఈ యొక్క విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అలాగే అన్ని రాష్ట్రాలు కూడా ఈ 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించాలి అని ఆయన కోరారు.ప్రపంచవ్యాప్తంగా 137 వ మే డే ను ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించినందుకు జరుపుకునే మే డేను కార్మిక గర్జనగా జరపాలని ఏఐటియుసి జాతీయ సమితి పిలుపునిచ్చారు అందులో భాగంగానే ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని కనీస వేతనం 26000 ఉండాలి అని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆటో హమాలీ వీధివిక్రయదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మిక చట్టాలు రద్దు చేయాలి అని కార్మిక గర్జనగా మేడేని యావత్తు భారతదేశం లో ఉన్న కార్మిక వర్గం జరపాలని ఏఐటీయూసీ పిలుపునిచ్చారు.అందులో భాగంగా తిరుపతి జిల్లాల్లో ఉన్న యావత్తు కార్మిక వర్గం కార్మిక వర్గానికి మద్దతుగా ప్రజానీకం పెద్ద ఎత్తున మేడే ప్రదర్శనలు సభకు ర్యాలీలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

సురుటుపల్లి ఆలయ కోనేటి నిర్మాణ పనులను ప్రారంభించండి

ఆలయ ధర్మకర్తల మండలికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి సూచన

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆగిన కోనేటి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని రాష్ట్ర విద్యుత్తు,అటవీ భూగర్భ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,స్వర్ణలత దంపతులు పల్లి కొండేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెంటరాగా మంత్రి పెద్దిరెడ్డి దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.సురుటుపల్లి ఆలయం ప్రవేశం వద్దకు మంత్రి చేరుకోగానే ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తదనంతరం గురు గ్రహం మీనరాశి నుంచి మేష రాశికి ప్రవేశించిన నేపథ్యంలో ఆలయ ముఖ మండపంలో గురు గ్రహ పరిహారం కోసం 9 అడుగుల గంధకలంకరణతో గజ వాహనంపై దర్శనమిస్తున్న దక్షిణామూర్తికి మంత్రి పెద్దిరెడ్డి దంపతులు,ఎమ్మెల్యే ఆదిమూలం ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు కార్తికేసన్ మంత్రి పెద్దిరెడ్డి దంపతులకు,ఎమ్మెల్యేకు గురుగ్రహ పరిహార పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో గురు గ్రహ పరిహారం కోసం సిద్ధం చేసిన దక్షిణామూర్తి గంధక అలంకరణ చూసి మంత్రి పెద్దిరెడ్డి దంపతులు ముద్దులయ్యారు.అనంతరం యధావిధిగా మరగదాంబిక సమేత వాల్మీకేశ్వర స్వామిని,నందీశ్వరుని పల్లి కొండేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించడం జరిగింది. తదనంతరం మంత్రి పెద్దిరెడ్డి దంపతులను, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలమును ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు,మంత్రోచ్చారణాల మధ్య ఆశీర్వదించారు.అనంతరంఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి మంత్రి దంపతులకు తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనులను చైర్మన్ బాలాజీ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో ఆగిన కోనేటి నిర్మాణ పనులను చేపట్టి త్వరితంగా పూర్తి చేయాలని,ఇందుకు సంబంధించి పూర్తి సహకారాన్ని అందిస్తానని మంత్రి పెద్దిరెడ్డి హామీ ఇచ్చినట్టు చైర్మన్ బాలాజీ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సురేష్,సత్య,ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాలిరెడ్డి రాధాకృష్ణారెడ్డి,సత్యవేడు సింగిల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి,వివిధ మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు సుశీల్ కుమార్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,బిరేంద్ర వర్మ,సర్పంచులు రూబెన్,గోవింద స్వామి,బెల్ట్ రమేష్, మాజీ సర్పంచ్ గోవిందస్వామి,ఎంపీటీసీ బాలయ్య,భాస్కర్ నాయుడు,అపరంజిరాజు, నారాయణ,తొప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై దాడిని ఖండించిన జనసేన

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని ఆదివారం ఉదయం విలేకర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైసీపీ పార్టీ మంత్రి వారి అనుచరులు చంద్రబాబు నాయుడు పై రాళ్లు విసరడం పై తీవ్రంగా ఈ రాష్ట్రంలో అరాచకాలు ఎక్కువైపోయిందని అధికారంలో ఉన్న వైసీపీ వాళ్లు వైసిపి పార్టీ నాయకులు ఇలాంటి దాడులు చేయడం నీచమైన చర్యగా జనసేన పార్టీ ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి అందులో జెడ్ ప్లస్ కేటగిరీ కలిగిన నాయకుడు చంద్రబాబుపై ఇలాంటి దాడులకు దిగడం మంచి పద్ధతి కాదని ఈరోజు అధికారంలో ఉన్నామని ఇలాంటి దాడులు చేయడం పై జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూన్నదన్నారు. ఈ దాడులలో పాల్గొన్న మంత్రిని వారి అనుచరులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే వారిని పార్టీ నుంచి తొలగించాలని నగిరి నియోజవర్గం జనసేన పార్టీ నాయకుడు పుత్తూరు జనసేన నాయకుడు ఏపీ రాష్ట్ర కాపు సంక్షేమ సేన ఆర్గనైజింగ్ సెక్రటరీ పి గోపి రాయల్ అలాగే జనసేన నాయకులు జి కృష్ణయ్య శ్రీరామ్ గోపి మునిరాజా కే రమేష్ బాబు తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బూత్ ఇన్ చార్జ్ లకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - గూడూరు : టీడీపీ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు ఆదివారం ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గూడూరు విశ్రాంత ఉద్యోగుల భవనంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ టీడీపీ, ఆర్టీఎస్ బృందాల ఆధ్వర్యంలో గూడూరు పట్టణ, రూరల్, చిల్లకూరు మండలాల పరిధిలోని క్లస్టర్, బూత్ ఇంచార్జ్ లతో టీడీపీ యాప్, హౌస్ మ్యాప్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

నేడు కలెక్టరేట్ లోని వివిధ శాఖల మరియు
తుడా సిబ్బందికి వైద్య పరీక్షలు: కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: భారతదేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా మొట్ట మొదటిసారిగా ఒక నియోజకవర్గంలోని ప్రజలందరికీ పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు నిర్వహించి అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ చేసి రోగం ముదరకుండానే వారికి చికిత్స అందించే దిశలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించాలని ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు వైద్య పరీక్షలకు నడుం బిగించారని, అందులో భాగంగా అసంక్రమిత వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు తుడా సహకారంతో నేటి సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బందికి మరియు తుడా సిబ్బందికి డ్రై రన్ లో భాగంగా రక్త పరీక్షలు ఈసీజీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 7 గంటలకు జిల్లా కలెక్టరేట్లోని వివిధ శాఖల సిబ్బందికి మరియు తుడా సిబ్బందికి సుమారు 3000 రూపాయల విలువ చేసే రక్త పరీక్షలు మరియు ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేపట్టడం జరుగుతుందని, పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే ఉద్యోగస్తులు ఏమి తినకుండా ఫాస్టింగ్ తో రావాల్సి ఉంటుందని, అలాగే వారి ఆధార్ కార్డును రిజిస్ట్రేషన్ కొరకు మరియు ఫాలోఅప్ కొరకు తీసుకొని రావాల్సి ఉంటుందని ఈ అవకాశాన్ని సంబంధిత శాఖల ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఆస్తికోసం ఇరు వర్గాల దాడులు

విశాలాంధ్ర-మదనపల్లి : ఆస్తి కోసం ఇరు వర్గాల వారు కర్రలతో పరస్పర దాడులు చేసుకున్న సంఘటన ఆదివారం బి కొత్తకోట మండలంలో జరిగింది. పోలీసుల కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని గొల్లపల్లి దళితవాడకు చెందిన కోనప్ప వెంకటరమణ కు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ పొలం ఉంది. ఆ పొలంలో దారి వేయడానికి అదే ఊరికి చెందిన మారెప్ప కోనప్ప భూమిని ఆక్రమించే ప్రయత్నం చేశాడు. కోనప్ప భూ ఆక్రమణను అడ్డుకోవడంతో మారెప్ప కథలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. గమనించిన కోనప్ప కుమారుడు వెంకటరమణ తన తండ్రిని కొట్టాడని కోనపపై కరాలతో ఎదురుదాడికి దిగడంతో మారెప్ప కూడా గాయపడ్డాడు. ఘర్షణలో ఇరు వర్గాలు గాయపడటంతో గాయపడిన వారిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బీకొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-మదనపల్లిరూరల్: టిడిపిఇన్చార్జి రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం80 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితులకు ద్రోహం చేస్తున్నాడని దళితులకు అమలుపరిచే 26 పథకాలు రద్దు చేశారని అంబేద్కర్ విదేశీ విద్యకు ఎగ నామం పెట్టాడని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తన సొంత పథకాలకు మళ్లించుకున్నాడని గతంలో ఎస్సీలకు ట్రాక్టర్లు ఇన్నోవా కార్లు ఆవులు గొర్రెలు వంటివి సబ్సిడీ కింద ఇచ్చే వారని ఇప్పుడు వాటికి తిలోదలకు ఇచ్చారని దళితులకు భూమి కొనుగోలు పథకాన్ని నిలిపివేశారని గతంలో ఏ ప్రభుత్వంలో జరగని విధంగా ఎస్సీల మీద దాడులు జరుగుతున్నాయని దళిత డాక్టర్ సుధాకర్ మాస్కులు అడిగిన నేరానికి అతడిని పిచ్చివాడిని చేసి చంపేశారని ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్ సుబ్రమణ్యమును చంపి హోమ్ డెలివరీ చేశారని పులివెందులలోనే నాగమ్మ అనే దళిత మహిళ చంపబడితే నేరస్తులు కళ్ళ ముందు తిరుగుతున్న ఏమీ చేయలేదని మదనపల్లెలో ఓం ప్రకాష్ అనే దళిత యువకుడు మద్యం రేట్లు పెంచారని ప్రభుత్వాన్ని దూషించిన నేరానికి ఆ మరుసటి రోజే శవమైతేలాడని డాక్టర్ అచ్చన్నను హింసించి చంపేశారని ముఖ్యమంత్రి ఇంటికి ఒక వేటు దూరములో తాడేపల్లిలో దళిత యువతిని మానభంగం చేసి ఆటోలో ఇంటి దగ్గర దించారని ఈ విధంగా దళితుల పైన దుర్మార్గంగా వ్యవహరిస్తుంటే విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఎర్రగొండపాలెం లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీద రాళు విసరడం నల్ల బెలూన్లు ఎగరవేయడం ప్రతిపక్షంలో ఉన్నట్లుగా షర్టు ఊడదీసి దర్శనమివ్వడం విద్యార్థులకు ఏ విధంగా సంకేతం ఇవ్వదల్చాడని విమర్శించారు సాక్షాత్తు ఎన్ ఎస్ జి కమాండోలు రక్షణ ఉన్న చంద్రబాబు నాయుడు మీద దాడి చేస్తే ఎన్ ఎస్ జి కమాండోలు కాల్పులు జరిపితే అక్కడ దళితులను అడ్డంపెట్టుకుని వారికి ఏమైనా ప్రాణహాని జరిగితే దానిని చంద్రబాబు దళితులను చంపించాడని చెప్పడానికి నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని ఈ కుట్రలో జగన్మోహన్ రెడ్డి తో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి స్థానిక పోలీసులు భాగస్వాములుగా ఉన్నారని దీనిని వెంటనే విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి జరగకుండా అడ్డుకోవలసిన అవసరం కేంద్ర ప్రభుత్వం మీద ఉందని ఈ విషయాలన్నిటినీ దళిత సోదరులు గమనించాలని రాళ్లదాడిలో ఎన్ ఎస్ జి ప్రైవేక్షక కమాండెంట్ సంతోష్ కుమార్ గాయపడి అతని తలకు కుట్లు కూడా వేయడం జరిగిందని ఇకనైనా ఇలాంటి కుయుక్తులు మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఇంటింటా తెలుగుదేశంకు విశేష స్పందన: చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పుంగనూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆదివారం రోజున మండలంలోని చంద్రమకులపల్లి పంచాయతీ పరిధిలో కృష్ణాపురం ఒంటిమిట్ట గానుగుల గడ్డ ఏళ్లారు బైలు గ్రామాల్లో పర్యటన చేస్తూ ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు,.. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆయనకు అడుగడుగునా స్వాగతం పలికారు. ఆయన ప్రజలతో మమేకమౌతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలకు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం కోసం (ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎండగట్టడం కోసం ముందుకు రావాలన్నారు. వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న గ్రామాల్లో ఎక్కడ కూడా ఏటువంటి అభివృద్ధి చెందలేదన్నారు. దొడ్డిదారిన గెలిచిన సర్పంచులు ఎంపీటీసీలు వారి అధిష్టానాన్ని వారి ప్రభుత్వాన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు అడగలేకపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 14వ ఆర్థిక సంఘం నిధులు కూడా పంచాయతీలకు రానివ్వకుండా ముఖ్యమంత్రి ఇతర పనులకు చేయడం జరిగిందని తద్వారా గ్రామాల అభివృద్ధి కుంటుబడడం జరిగిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి గ్రామాల అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో తప్పనిసరిగా అధికారంలోకి రావాలని తెలియజేశారు. అనంతరం పట్టణంలోని కొత్త ఇండ్లు ప్రాంతంలో పర్యటించి ప్రజా సమస్యలు ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీకాంత్ సుబ్రమణ్యం రాజు సయ్యద్ సుహేల్ భాష సివిరెడ్డి పోలీస్ గిరి మాధవరెడ్డి ప్రసాద్ స్వామి మోహన్ రెడ్డి రామయ్య గంగులప్పా నరసింహులు పులి మోహన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పలమనేరు :రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో చాలా సంవత్సరాలుగా అతి తక్కువ జీతాలతో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని అలాగే కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధీకరణ కోరుతూ ఈనెల 25వ తేదీ చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఉమ్మడి చిత్తూరు జిల్లా చైర్మన్ శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి పి.బి.బాలసుబ్రహ్మణ్యం లు పేర్కొన్నారు. ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుమన్ నాయకత్వంలో ప్రత్యేకంగా అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం కోసం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనుక ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రతి ఒక్క అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగి ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు పద్మజా రెడ్డి, రామానుజులు, జిల్లా జేఏసీ నాయకులు కిరణ్ కుమార్, రమణయ్య, ధనుంజయులు, సంతోష్ ,భరత్, రెడ్డి ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని సేవలో తిరుపతి కలెక్టర్ వెంకట రమణారెడ్డి

విశాలాంధ్ర-ఐరాల: వినాయక స్వామి దర్శనార్థం తిరుపతి కలెక్టర్ వెంకట రమణ రెడ్డి కుటుంబ సభ్యులతో ఆదివారం కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్ .వి .కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర -ఐరాల: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యులు మరియు కడప ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కాణిపాకం విచ్చేశారు. వారిని ఏ ఈ ఓ రవీంద్రబాబు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలే పేదలకు శ్రీరామరక్ష:ఎమ్మెల్యే వెంకటేగౌడ

కొత్తూరు పంచాయతీలో గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి:మండలంలోని ఎం.కొత్తూరు పంచాయతీ లో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం జోరందుకొన్నది. పంచాయతీ బాట పట్టిన ఎమ్మెల్యే వెంకటేగౌడు,ఎంపీపీ రెడ్డెప్ప,రాష్ట్ర నాయకులు కృష్ణమూర్తి కి అడుగడుగునా మహిళలు స్వాగతం పలికారు. గ్రామాల్లో మహిళలు చురుగ్గా వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు అన్నివర్గాల లబ్దిదారులకు అందయా లేదా అడిగి తెలుసుకున్నారు.మూడేళ్ళలో ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ,ప్రభుత్వ సేవలు కరపత్రాలు రూపంలో పంచిపెట్టారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అరా తీశారు.అకాల వర్షం వల్ల దెబ్బతిన్న పంట నష్టాల గురించి రైతన్నలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా నష్టపోయిన రైతన్నల వివరాలు సంబంధిత అధికారులు నమోదు చేసి,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాలో అర్హులందరికీ వర్తించిన ప్రభుత్వ స్కీంలు అందించడంలో సచివాలయ సిబ్బంది పని తీరు మెండుగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. శనిపల్లి ,మునిపల్లి, రామసముద్రం, ఎం కొత్తూరు గ్రామాల్లో మేజర్ సమస్యలు, కొన్ని సంవత్సరాలు గా ఏదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు. కైగల్ టూ రామసముద్రం వరకు రోడ్డు నిర్మించాలి, వాహనాలు పోవాలంటే చాల ఇబ్బందికరం, ఆ రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని కోటి ఆశలతో ఏదురుచూస్తున్నామని గోడు ఎమ్మెల్యేకు విన్నవించుకొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రోడ్డు పనులు శరవేగంగా జరిగి,విస్తరణ చేపట్టి, జల్లి వేశారు.చుట్టుపక్కల ప్రజలు ఆశ పడ్డారు మన ప్రభుత్వం లో నిర్మాణం పూర్తి స్థాయికి వస్తుందని, కానీ అంతలోనే రోడ్డు పనులు గట్టున పెట్టారు.రోజులు లెక్కపెట్టి వేసిన జల్లిని ఊడ్చేశారు. ఎప్పుడు రోడ్డు అకాల వర్షంతో రోడు భారీ మరమ్మతులకు నోచుకొంది.మా గ్రామాల చిరకాల కోరిక మీరే తీర్చాలి ఎమ్మెల్యే సారు ని మొరపెట్టుకున్నారు. ఆదేవిధముగా మునిపల్లి గ్రామంలో త్రాగడానికి నీరు లేక రోజు ఉదయం పొలాల బాట పట్టాలని ఎంపీపీ ని కోరారు .నీళ్లు మీ గ్రామంలో కొరత లేకుండా పనులు చేపించే బాధ్యత తీసుకొంటామని భరోసా ఇచ్చారు.నాలుగు గ్రామంలోను డ్రైనేజీ,వీధి రోడ్లు,జగనన్న ఇల్లు సమస్యల దర్శనం మెండుగా పజా ప్రతినిధులకు ఫిర్యాదులు అందాయి.వాటిని త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడు, రాష్ట్ర వ్యవహారాల కార్యదర్శి మోగసాల కృష్ణమూర్తి , ఎంపీపీ మోగసాల రెడ్డప్ప,సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీడీఓ రాజేంద్రబాలజీ,సెక్రెటరీ త్యాగరాజు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరు వైకాపా అభ్యర్థిగా కృపాలక్ష్మి ...?? 21

- జగనన్న ఆశీస్సులే తరువాయి...

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి వచ్చే ఎన్నికల్లో తనకు బదులుగా తన కుమార్తె కృపాలక్ష్మి పోటీ చేయించడానికి రంగం సిద్ధం చేస్తున్నారని ప్రచారంలో ఉంది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నారాయణస్వామి ఒక సారి సత్యవేడు నుంచి, రెండుసార్లు గంగాధర నెల్లూరు నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతు న్నారు. జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు పార్టీ లో పలువురు సీనియర్ నాయకులను కలసి చర్చలు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. ఇప్పటికే కృపాలక్ష్మి తండ్రి రాజకీయ అడుగుజాడల్లో నడుస్తూ సుమారు ఐదు సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం క్రియాశీల కంగా పనిచేస్తున్న నేపథ్యంలో ఇప్పటికే అధిష్టానం జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆమోదానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు విశ్వసనీయ సమాచారం. త్వరలో అధికారికంగా ప్రకటించడమే తరువాయి అంటున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని నేడో రేపో కలవనున్నట్టు తెలుస్తోంది. చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు పార్టీ పెద్దలకు తన ఆలోచనలను తెలిపిన నారాయస్వామి సన్నిహితులతో చర్చించడానికి సన్నాహాలు చేసుకుంటున్నారని తెలిసింది. కొంత కాలంగా నారాయణ స్వామి తమ కుమార్తెను రాజకీయ వారసురాలిగా చెయ్యాలనే ఆలోచనతో ఉన్నట్లు ఆయన సన్నిహితులు చెప్పారు. కాగా ఇప్పటికే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇద్దరు ప్రముఖ రాజకీయ నాయకుల వారసులకు ఎమ్మెల్యే టికెట్ కు అధిష్టానం నుంచి హామీ లభించిన విషయం తెలిసిందే. వైకాపా పార్టీ అధిష్టానం యువతను ప్రోత్సహిస్తున్న క్రమం, అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నారాయ ణ స్వామి విధేయుడుగా ఉన్న నేపథ్యంలో కృపాలక్ష్మిని అభ్యర్థి గా కచ్చితం గా ప్రకటించే అవకాశం ఉన్నట్లు డిప్యూటీ సిఎం సన్నిహితులు చెబుతు న్నారు. న్యాయ శాస్త్రం చదివిన కృపాలక్ష్మి కూడా ఆసక్తిగా ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే వైకాపా శ్రేణులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్న పరిస్థితి.ఏదిఏమైనా ఈ వారం లో క్లారిటీ వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

చిత్తూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కేంద్రం చిత్తూరు అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకం గా నిధులు కేటాయించాలని చిత్తూరు అభివృద్ధి వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం చిత్తూరు లోని ఎన్జీవో హెూం లో కుమార్ వర్మ అధ్యక్షతన ఆదివారం ప్రత్యేక సమావేశం జరిగింది. 112 సంవత్సరాల చరిత్ర కలిగిన జిల్లా కేంద్రం చిత్తూరు ను అభివృద్ధి చేయడానికి పాలకులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు తగినంత శ్రద్ధ పెట్టకపోవ డం చిత్తూరు ప్రజలు ఆందోళన చెందుతున్నారని రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధి కి అవసరమైన నిధులు కోసం ప్రజా ప్రతినిధులు ఉమ్మడి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్, చిత్తూరు పట్టణ ఆడిటర్స్ అసోసియేషన్, సంతపేట అభివృద్ధి కమిటీ, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ, చిత్తూరు నగరాభివృద్ధి కమిటీ, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్, రిటైర్డ్ బి.సి ఎంప్లాయిస్ అసోసియేషన్, నివాసప్రాంతాల సంక్షేమ కమిటీ, న్యాయవాదుల సంఘం, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, సీఐటీయూ, ఐఎఫ్టియూ నాయకులు రాంబాబు,అజంతుల్లా, శ్రీనివాసమూర్తి,కార్పొరేటర్ అశోక్, కె.ఎన్ మురళి, కుమారేశ్, సురేంద్రనాథ్, గిడ్డు బాయి, చైతన్య, కాంజీవరం సురేంద్రన్ లు చిత్తూరు ప్రధాన సమస్యలు చర్చించి మన చిత్తూరు అభివృద్ధి వేదిక పేరుతో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో తీర్మానాలు చేసారు. వేదిక కన్వీనర్గా పి.చైతన్య నుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిత్తూరు లోని వివిధ ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలు, ఉద్యోగకార్మిక సంఘాలు,నివాస ప్రాంత సంఘాలన్నీ కలసి ఉమ్మడి కార్యచరణ చేపట్టా లని సమావేశం నిర్ణయించింది. డివిజన్లలో నీటి పైపులు లీకేజీని మున్సిపల్ అధికారులు వెంటనే చేపట్టాలన్నారు. కుక్క కాటుకు ప్రజలు గురికాకుండా తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని దోమల నివారణకు అన్ని డివిజన్లలోని కాలనీల్లో ఫాగింగ్ చేయాలని దోమలు వ్యాప్తి చెందకుండా మురికి కాలువలను ప్రతి రోజు శుభ్రం చేయాలన్నారు. అవసరమైన పారిశుధ్య సిబ్బందిని నియమించాలి లెనిన్ నగర్లోని డంపింగ్ యార్డును నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని మూతబడిన సహకార సంస్థలను తెరవాలని, చిత్తూరు శాశ్వత నీటి సమస్య పరిష్కారం కోసం నిర్దేశించిన అడవిపల్లె రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలని, చిత్తూరు నరాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం

విశాలాంధ్ర -ఐరాల: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందుగల గో సంరక్షణ ట్రస్ట్ కి కొండపూర్ హైదరాబాదు వాస్తవ్యులు సాంబశివరావు కుటుంబ సభ్యులు 1,00,116 రూపాయలు డిడి రూపంలో పర్యవేక్షకులు శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

తేజస్వి డైరీ అధినేతలు

క్రీడల గ్రౌండ్కి లక్ష రూపాయలు వితరణ

విశాలాంధ్ర-ఐరాల: పూతలపట్టు మండలం అనంతపురం పీఎస్ఆర్ వన సంరక్షణ సమితి క్రీడలు గ్రౌండ్ కి తేజస్వి డైరీ అధినేతలు గౌహతి సుబ్బారెడ్డి. నీరద్రాక్ష నాయుడు లు ఆదివారం లక్ష రూపాయలు చెక్ ని గ్రౌండ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ ,వైస్ ప్రెసిడెంట్ సుధీర్ కుమార్ లకు అందించారు. ఈ సందర్భంగా గౌహతి సుబ్బారెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సుబ్బారెడ్డి ఆశయాలను నెరవేరుస్తానని ఆమె తెలిపారు. సుబ్బారెడ్డి లేని లోటు ప్రజలకు సేవ చేయడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాస్లా మణి, పెనుమూరు వైసిపి మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి ,సింగల్ విండో అధ్యక్షులు గోవింద్ రెడ్డి ప్రొఫెసర్ విద్యాసాగర్, న్యాయవాది రాజేందర్ ,సుబ్బారెడ్డి కుమారులు గుణేశ్వర్ రెడ్డి తేజేశ్వర్ రెడ్డి నాయకులు పట్టాభి రామ్మూర్తి రెడ్డి పట్టాభి రెడ్డి ,వెంకట్ రెడ్డి, సుబ్బారెడ్డి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రోజాకు గాలి భాను ప్రకాష్ సెల్ఫీ ఛాలెంజ్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరులో టీడీపీ హయాంలో కట్టిన టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద సెల్ఫీ దిగిన భానుప్రకాష్ ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్ మంత్రి రోజా ఇవి మా టీడీపీ ప్రభుత్వ హాయాంలో పేదలకు నాడు పుత్తూరులో కట్టించిన 1080 టిడ్కో ఇళు ..కల్లుంటే చూడండి..ఇదీ పేదలకోసం చేసిన అభివృద్ధి అంటే గత ప్రభుత్వ హయాంలో దాదాపు 90శాతం పూర్తయిన ఇళ్లను.. ఈ ప్రభుత్వం మిగిలిన 10శాతం పూర్తి చేసి పేదలకు పంచకుండా వదిలేసారని వ్యాఖ్యపేదవాళ్లపై మీకు ఎందుకింత కోపం,పేదవారు విలాసవంతమైన ఇండ్లలో నివాసం వుండడం ఇష్టం లేదా ఈ నాలుగేళ్లలో మీరు కట్టిన ఇళ్లెన్ని.మీరు కట్టిన ఇళ్లెక్కడ జవాబు చెప్పగలరా అంటూ జగన్ కు, మంత్రి రోజాకు సూటి ప్రశ్న వేసిన భానుప్రకాష్ తన మొబైల్ ఫోన్ తో స్వయంగా పుత్తూరు వినాయకపురం టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద సెల్ఫీ దిగి ఛాలెంజ్ విసిరిన భానుప్రకాష్ నియోజకవర్గంలో నాటి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు,నేటి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వైసీపీ ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసరాలని మండల నాయకులకు పిలుపునిచ్చిన టీడీపీ ఇంచార్జ్ గాలి భానుప్రకాష్.

మారెమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- పలమనేరు:స్థానిక పట్టణంలోని మదనపల్లి రోడ్డు పక్కన వెలిసిన మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు సామాజిక సేవ కార్యకర్త, కె చిన్న హేమ దంపతులు మారేమ్మకు ప్రత్యేక పూజలు అభిషేకాలు ఏర్పాటుచేశారు.అనంతరం ఎండలు తీవ్రత దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, మౌనిక,అంజలి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే

ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు: అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నగరంలోని గంగనపల్లి లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, వార్డు వాలంటీర్స్ తో కలిసి వార్డులో ప్రతి ఇంటి గడప గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందింది లేనిది స్వయంగా ఎమ్మెల్యే అడిగి తెలుసుకునారు. డ్రైనేజీ, సిసి రోడ్స్, ఎలక్ట్రిపోల్స్, స్ట్రీట్ లైట్స్, ఇంటి పట్టాలు, లేవు అని స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతల కార్యకర్తలు పలువురు అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు .

నేడు నగరపాలక కార్యాలయంలో స్పందన

విశాలాంధ్ర -చిత్తూరు : నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం “స్పందన” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ . జె అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్ నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలన్నారు. అన్ని వార్డు సచివాలయల్లోనూ సాయంత్రం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్ సెంటర్ నెంబర్ 08572-232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఆమ్ఆద్మీ పార్టీ పోటీ

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ లో ఉంటుందని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ ఆర్ మణి నాయుడు తెలిపారు. ఆదివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీకి క్షేత్రస్థాయిలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఢిల్లీలో ఛతిస్ గఢ్ , గోవా తదితర ప్రాంతాలలో పార్టీ అధికారంలో ఉందని, 2024లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా 175 నియోజకవర్గాలలో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీకి సిద్ధమవుతుందని మరో మూడు నెలల్లో బూత్ లెవెల్ నుండి రాష్ట్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి మంచి ఆదరణ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటాచలపతి ఆర్కే పట్నం, నరేష్ ,వెంకటేష్ అనురాధ, రాజేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా బాబును సత్కరించిన గణేష్

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని దిగపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ యూత్ లీడర్ గణేష్ ఆదివారం తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి చల్ల రామచంద్రారెడ్డిని కొలింపల్లి క్రాస్ నందు సత్కరించారు ఇదేం కర్మ అనే ప్రోగ్రాం హాజరయ్యేందుకు అధిక సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు వలసపల్ల గ్రామం నందు తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మండలం నుంచి కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ భూషణ శివ గంగిలప్ప ముని రాజా వెంకటరమణ హరిబాబు కేశవ పాల్గొన్నారు.

పుస్తకాలకు మించిన మిత్రులు లేరు

విశాలాంధ్ర-పలమనేరు: ఒక మంచి పుస్తకం 100మంది మిత్రులతో సమానమని తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాథం నాయుడుఅన్నారు.ఆదివారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని కళామందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తలదించుకొని పుస్తకాలు చదవడం అలవాటైతే జీవితంలో తలెత్తుకొని బ్రతికేలా తయారు అవుతారన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న మాటలను గుర్తుంచుకొని కొత్త పుస్తకాలు కొని చదవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు200 పుస్తకాలనుపంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో గంగవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరుశురాం, జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి, శివశంకర్, సంస్థ కార్యదర్శి పుష్ప పాల్గొన్నారు.

పెద్దపంజాణి ఎస్ఐగా శ్రీనివాస్ బాధ్యతలు

విశాలాంధ్ర -పెద్దపంజాణి: పెద్దపంజాణి నూతన ఎస్సైగా టి.శ్రీనివాసులు.ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రం లో రోడ్డు సేఫ్టీలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై పెద్దపంజాణికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ స్వర్ణతేజ బదిలీపై అనంతపురం వెళ్లారు. నూతన ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

సులబ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర-తిరుపతి: టీటీడీలో అధర్మం రాజ్యమేలుతోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ అన్నారు. కరోనా కాలంలో తిరుమల కొండపైన పరిశుభ్రతను కాపాడటంలో కీలక పాత్ర వహించిన సులబ్ కాంటాక్ట్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిన సంగతి మరిచిపోరాదని అలాంటి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయక పోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న 11 వేల రూపాయల జీతాన్ని ఇకపైన 8000 ఇస్తామంటూ అరా కొరా వేతనాలలో కూడా ప్రస్తుతం ఇస్తున్న జీతంలో మరింత కోత విధిస్తామంటూ కాంట్రాక్టర్లు బెదిరించడం చాలా సిగ్గుచేటు అయిన విషయమని అన్నారు. అందుకోసం కార్మికులు అలిపిరి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని వారందరికీ సుప్రీంకోర్టు చెప్పిన విధంగా కనీస వేతనం 26 వేల రూపాయలకు తక్కువ లేకుండా చూడాలి అని మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రతి గెస్ట్ హౌస్‌లో రెస్ట్ రూమ్‌ని ఏర్పాటు చేయాలని వారాంతపు సెలవు అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డి రవి, చంద్ర శేకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన జ్ఞానంబవారి మధురెడ్డి ఆదివారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిసి ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకు న్నారు. అనంతరం జ్ఞానాంబవారి మధురెడ్డి మాట్లాడుతూ అతి పిన్న వయసులో శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తనను ఎంపిక చేసిన నాయకులు శాసనసభ్యులు మధు రెడ్డికి రుణపడి ఉంటానని శాసనసభ్యులు తనపై ఎంతో నమ్మకంతో తనకు ఈ పదవి ఇచ్చారని ఈ పదవికి న్యాయం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ శాఖ పరిధిలో ఉన్న రైతుల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తానని రైతులకు శాసనసభ్యులు సూచనలతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. అలాగే నూతనంగా తనతోపాటు ఎన్నిక కాబడిన వైస్ చైర్మన్ కృష్ణకి మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జైశ్యామ్ శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంభాకం మునికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కీళ్ల పట్టు దళితవాడలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఇంటింటికి వెళ్లి నగరి తెదేపా నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ భాను ప్రకాష్ తో కలిసి ప్రచారం నిర్వహించారు .కరపత్రాలు పంచుతూ మన రాష్ట్రం తిరిగి గాడిన పడాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేస్తే తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమపరంగా గాని అభివృద్ధి పరంగా గాని వెళ్లగలదని భాను ప్రకాష్ ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించారు. కల్లబొల్లి మాటలు నమ్మి 2019వ సంవత్సరం మాదిరి మోసపోవద్దని ప్రజలకు తెలియజేశారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేస్తేనే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుటకు అవకాశం ఉందని అది మీ చేతుల్లోనే ఉందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఖాదర్బాషా, గుణ 'కృష్ణారెడ్డి' ఎల్‌టిఎస్ రాజా 'ఎస్ ఎస్ కుమార్' రమేష్ బాబు 'రొక్కం బ్రదర్స్ ,కన్నయ్య 'చిట్టి అలియాస్ వెంకటేష్ 'శేఖర్' అలిమత్తు, సత్రవాడ ఆర్ముగం, జ్యోతి నాయుడు మణికంఠ టిఎన్టిఈసి రాష్ట్ర అధికార ప్రతినిధి బాలాజీ టిఎన్‌టియుసి మండల కార్యదర్శి ఆనంద రెడ్డి నారాయణస్వామి నాయుడు శ్రీనివాస్ రెడ్డి నాగరాజు మరియు తెదేపా కార్యకర్తలు ,నాయకులు అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

షార్ గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణకు ఉగాది పురస్కారం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణను ఉగాది పురస్కారంకు ఎంపిక చేశారు. గుంటూరుకు చెందిన తెలుగు మరియు సంస్కృత అకాడమీ వారు 2023 ఉగాది పురస్కారాలు ప్రకటించారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి ఉగాది పురస్కారాలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా విద్య,శాస్త్ర సాంకేతిక రంగంలో గోపికృష్ణను ఎంపిక చేసి ఈ నెల 25 న గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆవరణంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఉగాది పురస్కారాలను అందజేస్తారు.

నేడు స్పందన కార్యక్రమానికి ఎస్పీ రాక : డీఎస్పీ

విశాలాంధ్ర - గుడూరు : గూడూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సోమవారం స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు గూడూరు డిఎస్పి సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్పందన కార్యక్రమానికి తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు సమస్యలపై ఎస్పీకి వినతులు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చేపల వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీనివాస కళ్యాణం మండపాల వద్ద వ్యాపారం చేస్తున్న చాపల విక్రయదారులకు వ్యాపార స్థలాలు చూపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో శ్రీనివాస కళ్యాణ మండపాల వద్ద చేపల విక్రయిస్తున్న వ్యాపార స్థలాలు ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు వారి సిబ్బందితో కలిసి వ్యాపారులపై జులుం చూపించడం జరిగింది. వ్యాపార స్థలాలలో ఎవరిని ఆ ప్రాంతంలో అమ్మనీయకుండా ప్రయత్నించడంతో వ్యాపారస్తులందరూ రోడ్డుపై నిరసన తెలియజేశారు. చేపల వ్యాపారులకు అండగా సిపిఐ, ఏఐటీయూసీ నాయకత్వం మద్దతు తెలిపింది. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా చేపలు విక్రయి స్తున్న విక్రయదారులకు ఎటువంటి ప్రత్యామ్నాయ వ్యాపార స్థలాలు చూపించకుండా ఆ ప్రాంతం నుండి తొలగించడం దారుణమని అన్నారు. ప్రతి సారి విక్రయదారులను తొలగించి నప్పుడల్లా వారు వేరే ప్రాంతానికి వెళ్లి ఆ వ్యాపార స్థలాన్ని అభివృద్ధి చేసుకున్న తరువాత మళ్ళీ మునిసిపల్ అధికారులు వారిని ఆ స్థలాల నుండి కూడా పంపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మునిసిపల్ అధికారులు ఇచ్చిన నోటీసులో భక్తుల మనోభావాలకు ఇబ్బందికరంగా ఉన్నట్లు తెలియజేశారు. అధికారులు ఇచ్చిన నోటీసులను గౌరవిస్తున్నామని అయితే ఒక ప్రాంతం నుండి వ్యాపారులను వేరొక ప్రాంతానికి మార్చేటప్పుడు వీధి వ్యాపారుల చట్టం 2014 ప్రకారం కొన్ని షరతులకు లోబడి, అధికారులు వ్యాపారులతో సమావేశమై వారిని వేరొక ప్రాంతానికి మార్చాలే తప్ప వారిని భయభ్రాంతులకు గురిచే యడం కాదన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ కమ్యూనిస్టు పార్టీ , ఏఐటీయూసీగా అధికారులకు ఒకటే తెలియ జేస్తున్నాం శ్రీనివాస కళ్యాణం మండపాల వద్ద ఎవరైతే వ్యాపారం చేస్తున్నారో వారందరికీ వ్యాపార స్థలాలు చూపించేంత వరకు పోరాడుతామన్నారు. చేపల విక్రయదారుల సమస్యలపై స్థానిక ఎమ్మెలే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి వారందరికీ చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తాం అని హామీ ఇవ్వడంతో ఈ నిరసన కార్యక్రమాన్ని ముగిసింది. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ శివ కుమార్, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు కే వై రాజా, యన్‌డి. రవి, యన్.శివ, వెంకటేష్, విజయ్,రాజా,గురవయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రాధాన్యత కల్పించే పార్టీకే వడ్డెర్ల మద్దతు

ఎస్టీ జాబితాలో చేర్చడానికి అందరూ సహకరించాలి -వడ్డెర సంక్షేమ సంఘం నేతల విజ్ఞప్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించే పార్టీకే వడ్డెర్లు మద్దతు ఇస్తామని ఆ కుల సంఘం నేతలు ప్రకటించారు. తరతరాలుగా సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ రంగాల్లో వెనుకబడిన వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అన్ని రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల విశ్వభారతి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం సాయంత్రం తిరుపతి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. తిరుపతి జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కమిటీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర్లు 40లక్షల మందికి పైగా ఉన్నారన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా వడ్డెర్లు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర్లు అభివృద్ధి చెందాలంటే చట్ట సభల్లో అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న జనాభా దామాషా ప్రకారం వడ్డెర్లకు ఐదు ఎమ్మెల్యే, రెండు పార్లమెంటు సీట్లు కేటాయించాలని వారు డిమాండు చేశారు. ఈ ప్రాతిపదికన ఏ రాజకీయ పార్టీ ముందుకు వస్తుందో వారికి వడ్డెర్లు అందరం అండగా నిలుస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేసినా నిధులు ఇవ్వక పోవడంతో ఏమీ అభివృద్ధి చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. వడ్డెర కార్పోరేషన్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని వారు డిమాండు చేశారు. ఇక టీటీడీ వంటి ధార్మిక సంస్థల మండలి ఏర్పాటు చేసే సమయంలో వడ్డెర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నామినేటెడ్ పదవుల్లో వడ్డెర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని నేతలు డిమాండు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వడ్డెర్లకు అవకాశం ఇవ్వాలని ఆ కుల సంఘం నేతలు కోరారు. వడ్డెర్ల పిల్లలు చదువు కోవడానికి ప్రభుత్వం సహకారం అందించాలని వారు కోరారు. ఇక వడ్డెర్ల సంఘం బలోపేతం చేయడానికి కమిటీ సభ్యులు అందరూ అంకిత భావంతో పని చేయాలని కోరారు. ఐకమత్యంగా ఏదైనా సాధించుకోవచ్చన్నారు. తిరుపతి జిల్లాలో వడ్డెర్లకు ఏదైనా సమస్య వస్తే అందరూ కలసి కట్టుగా వెళ్లి సమస్య పరిష్కరించడానికి కృషి చేయాలని వారు సూచించారు. మండల స్థాయిలో కమిటీలు బలోపేతం చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వడ్డెర జేఏసీ ఛైర్మన్ వేముల సుబ్బారావు, వైస్ ఛైర్మన్ గుంజి శ్రీనివాసరావు, తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమరనాథ్, ప్రధాన కార్యదర్శి కోనంగి శ్రీరాములు, వర్కింగ్ ప్రెసిడెంటు మల్లి శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శి దేరంగుల శ్రీధర్, ఉపాధ్యక్షులు వలిపి శ్రీరాములు, సంఘం నేతలు విజయకుమార్, తేపల్లె విజయ్ శ్రీనివాస్, జెరిపిటి జయరాం, గుంజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మే14 నుంచి వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్

- విజేతలకు రూ.25 లక్షల నగదు, ట్రోఫీల బహుకరణ - పాల్గొన్న ప్రతి టీముకు క్రికెట్ కిట్‌లు పంపిణీ

- వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడంతో పాటు యువతలో స్నేహ భావాన్ని పెంచడానికై మే 14వ తేదీ నుంచి వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. తుమ్మలగుంటలోని ఆయన నివాసం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల సహకారం వల్ల గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. పంచాయతీల నుంచి ఎంత మంది క్రీడాకారులు అయినా పోటీలో పాల్గొనవచ్చునని, 17 సంవత్సరాల వయస్సు దాటిన వారికి మాత్రమే అవకాశం వుంటుందన్నారు. ఏ పంచాయతీకి చెందిన వారు ఆ పంచాయతీ తరపున మాత్రమే ఆడాలన్నారు. అలాగే ఒక టీమ్ లో ఆడిన వారు మరొక టీమ్ లో ఆడటానికి వీలు లేదని, పోటీల్లో పాల్గొన దలచిన వారు వారి వయస్సు, చిరునామా ధ్రువీకరణకు సంబంధించిన పత్రాలు (ఆధార్, విద్యార్హత సర్టిఫికేట్లు) తప్పని సరిగా దరఖాస్తు ఫారానికి జత చేయాలన్నారు.

ఏప్రిల్ 25 నుంచే దరఖాస్తుల స్వీకరణ

వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన దలచిన క్రీడాకారులు 11 మంది ఒక టీమ్ గా ఏర్పాటై ఏప్రిల్ 25వ తేదీ నుంచి నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యే కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు చిరునామా, వయస్సు ధ్రువీకరణ పత్రాల నకల్లును తప్పనిసరిగా జత చేయాలని, పోటీల్లో పాల్గొనడానికి ఏలాంటి ప్రవేశ రుసుము వసూలు చేయడం లేదని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వివరించారు.అలాగే పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారునికి నాణ్యమైన టీ షర్ట్ తో పాటు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి టీమ్ ఉచితంగా క్రికెట్ కిట్ ను అందించడం జరుగుతుందని వెల్లడించారు.

రూ.25 లక్షల నగదు, ప్రతిష్టాత్మక ట్రోఫీలు బహుకరణ

వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.1లక్ష, రెండవ బహుమతిగా రూ.50 వేలు, మూడవ బహుమతిగా రూ.25 వేలు, నాలుగవ బహుమతిగా రూ.10వేలు ఇవ్వనున్నట్లు మోహిత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.5లక్షలు, రెండవ బహుమతిగా రూ.3 లక్షలు, మూడవ బహుమతిగా రూ.2 లక్షలు, నాలుగవ బహుమతిగా రూ.1లక్ష నగదును ఇవ్వనున్నట్లు చెప్పారు. వీరితో పాటు టోర్నమెంట్ లో ప్రతి మ్యాచ్ కు బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్ మెన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మెమెంటోలు ఇవ్వనున్నట్టు ఆయన వెల్లడించారు. క్రికెట్ పోటీలను పారదర్శకంగా నిర్వహించ డానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి నైపుణ్యత కలిగిన అంపైర్స్ తో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ కు సుమారు 500 నుంచి 750 టీమ్ లు వచ్చే అవకాశం ఉన్నట్టుగా అంచనా వేస్తున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోటీలు ప్రారంభం నుంచి ముగింపు వరకు అన్ని ప్రాంతాల్లో క్రీడాకారులతో పాటు వారి స్నేహితులు, మ్యాచ్ ను చూడటానికి వచ్చే ప్రేక్షకులు అందరికీ అల్పాహారం, భోజనం స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నామని మోహిత్ రెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు అందరూ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యువత సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలి

చేవూరు రమణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చేవూరు

విశాలాంధ్ర - గూడూరు : యువత సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని వైసీపీ సీనియర్ నాయకులు, సీఆర్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ చేవూరు విజయ్ మోహన్ రెడ్డి అన్నారు.గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు మెయిన్ రోడ్డులో చేవూరు రమణా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్, మానవత ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు చేవూరు విజయమోహన్ రెడ్డి మాట్లాడుతూ యువత సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ దశరథరామి రెడ్డి, అధ్యక్షుడు కలికి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బాల రాజు, దండు జయరామి రెడ్డి, కృష్ణ, సుధాకర్ రెడ్డి, అంకయ్య, శంకరయ్య, పొలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక విమానంలో రేణిగుంటకు చేరిన గుండె

విశాలాంధ్ర - రేణిగుంట : విశాఖ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో బ్రెయిన్ డెడ్ అయిన విద్యార్థి గుండెను ఆదివారం తరలించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ హాస్పిటల్‌లో అరుదైన గుండె మార్పిడి ఆపరేషన్ నిమిత్తం ఈ గుండెను తరలించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన విద్యార్థి కిరణ్ చంద్ ఆదివారం బ్రెయిన్ డెడ్ అయి మరణించారు. విషాదంలోనూ కిరణ్ తల్లిదండ్రులు గొప్ప నిర్ణయం తీసుకుని గుండెను దానం చేశారు. ఈ నేపథ్యంలో భాగంగా రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుపతి చిన్నపిల్లల హాస్పిటల్ వరకు ప్రత్యేక గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసిన పోలీసులు. సూరత్‌లో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి గుండెను వైజాగ్ మీదుగా తిరుపతికి తరలించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసింది.

మే 4 నుండి 12వ తేదీ వరకు న్యూఢిల్లీ శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: న్యూఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 4 నుంచి 12వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. మే 3న సాయంత్రం అంకురార్పణం జరుగనుంది. బ్రహ్మోత్సవాల ముందు ఏప్రిల్ 25వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం(ఆలయ శుద్ధి) నిర్వహిస్తారు. మే 4వ తేదీ ఉదయం 8.30 నుండి 9.30 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజా రోహణం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. మే 13వ తేదీన సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం నిర్వహిస్తారు.

విశ్వం నవోదయ-2023
ఉచిత మోడల్ టెస్టుకు విశేష స్పందన

విశాలాంధ్ర-తిరుపతి : స్థానిక వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు ఈ రోజు నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ఎంట్రెన్స్ మోడల్ టెస్టుకు వివిధ ప్రాంతాల నుంచి 379 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని విశ్వం విద్యాసంస్థలు అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి తెలియజేశారు. జాతీయ స్థాయిలో ఏప్రిల్ 29న జరుగు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ ఉచిత నమూనా పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నమూనా పరీక్ష రాయడం వలన రేపు రాయబోయే ప్రవేశ పరీక్ష సులభంగా రాయడమే గాక, ఆత్మస్తైర్యాని పెంపొందించి, మంచి ర్యాంకు సాధించేందుకు ఉపయోగపడుతుందని,2022 నవోదయ ఫలితాల్లో 59 మంది విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సీట్లు సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులని విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలోకి వలసల జోరు

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరుగా సాగుతున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గం, వేలవెడు నందు జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వేలవెడు, మదమాల, పల్లంపేటకు చెందిన సుమారు 100 టిడిపి కుటుంబాలకు చెందిన నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వేలవెడు, మదమాల, పల్లంపేటకు చెందిన ఆనంద్ రెడ్డి, ముని రాజారెడ్డి, బాలసుబ్రమణ్యం, వెంకటరామిరెడ్డి ,రంగారెడ్డి, శేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, మునిశేఖర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, డాక్టర్ మని, ప్రకాష్ నాయుడు, బలరామయ్య, చంద్రయ్య, వెంకటయ్య, డాక్టర్ వెంకటాద్రి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం కండువాలు వేసి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న సంక్షేమ పథకాలకు అలాగే శ్రీకాళహస్తిలో మధుసూదన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెరుమాళ్ రెడ్డి, రత్నం రెడ్డి, వడ్లతంగాల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, వెంకటరెడ్డి, గుణశేఖర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, చంద్రారెడ్డి, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో వర్షం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో ఆదివారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో పట్టణ ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. వారం రోజులపాటు విపరీతమైన ఉష్ణోగ్రతలతో ప్రజలు తల్లడిల్లిపోయారు. ఆదివారం మధ్యాహ్నం వరకూ 43 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. రెండు గంటల సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. జోరు వర్షం కురిసింది. వివిధ పనులతో ఇళ్ల నుండి బయటకొచ్చిన ప్రజలు తడిసి ముద్దయ్యారు. వాతావరణం చల్లబడడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జై భారత్ సత్యాగ్రహ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - గూడూరు : ఈ నెల 24వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పరిమళ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపుమేరకు జై భారత్ సత్యాగ్రహ సభ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరిమళ మాట్లాడుతూ బీజేపీ నిరంకుశ పాలనకు నిరసనగా ఈనెల 24వ తేదీ విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్ లో నిర్వహించనున్న జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. పార్లమెంటులో అధికార పార్టీ బిజెపి వ్యవహరిస్తున్న తీరు, ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడిచే విధంగా ఉందన్నారు. పాలకులను నిలదీస్తున్నందుకే రాహుల్ గాంధీపై కక్షతో కుట్రపూరితంగా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. ఈ నెల 24వ తేదీ విజయవాడలో జరిగే జయభారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మెదూరు శ్రీనివాసాచారి, గూడూరు మండల అధ్యక్షురాలు మాదాల రమాదేవి, గూడూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహబూబ్ భాషా, అహ్మద్ బాషా, మణి, ముని తదితరులు పాల్గొన్నారు.

వివాహం కాలేదన్న మనస్థాపంతో
యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిదిలోని తిమ్మనగారిపాళెం గ్రామానికి చెందిన సలీం (27) తనకు ఇంకా వివాహం కాలేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవాలని, గడ్డి మందు తాగి, తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గమనించిన తల్లిదండ్రులు, గూడూరు, నాయుడుపేట లలో చికిత్స చేయించి, ఆరోగ్యం క్షీణిస్తోంది అని వైద్యులు తెలపడంతో, మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి నగరంలోని సిమ్స్ ఆసుపత్రికి తరలించారు. సలీం చికిత్స పొందుతూ ఆదివారం ప్రాణాలు కోల్పోయిన విషయం, సలీం తండ్రి మస్తాన్ చిల్లకూరు పోలీసు వారికి లిఖితపూర్వకంగా ఆదివారం తెలిపారు. ఎస్ఐ బి. గోపాల్ కేసు నమోదు చేసి తనదైన శైలిలో దర్యాప్తు చేస్తున్నారు.